keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

సోమవారం 20, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ఉమ్మడి జిల్లాలో ఎంపీ నామ విస్తృత పర్యటన

2వ పేజీలో..

## బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలి..

2వ పేజీలో..



## ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

- బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నేతల నిర్ణయం
- ఖమ్మం బహిరంగ సభలో సీఎం హామీలపై ప్రజాప్రతినిధుల సమీక్ష..
- ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం
- ఎమ్మెల్యే సాయన్న, సినీ నటుడు నందమూరి తారకరత్నల మృతికి సంతాపం

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలకు మరింత ప్రచారం కల్పించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులు నిర్ణయించారు.

ఖమ్మంలో గత 18వ తేదీన జరిగిన భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు, మునిసిపల్ పట్టణాలు, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఇచ్చిన హామీలు, వెలువడిన ఉత్తర్వులు, కొనసాగుతున్న, మొదలు కావలసిన పనుల గురించి ప్రజా ప్రతినిధులు సమీక్షించారు.



ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో ఆదివారం రాత్రి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సుమారు రెండు గంటల పాటు జరిగిన సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, రాములు నాయక్, హరిప్రియ నాయక్ లు, ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధికి గతంలో చేసిన కృషిని, అంకితభావాన్ని ఈ సందర్భంగా నాయకులు నెమరువేసుకున్నారు. దేశంలో మరే రాష్ట్రంలో కూడా లేనివిధంగా కేసీఆర్ వినూత్న పథకాలు, కార్యక్రమాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తుండడాన్ని ప్రజాప్రతినిధులు కొనియాడారు. వీటిని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుపోవాలని నిర్ణయించారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా తీసుకుపోవాటానికి త్వరలోనే ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సదస్సు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

## వద్దిపేట గ్రామంలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి

3వ పేజీలో..



# జూలూరుపాడు మండలంలో పర్యటించిన బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఎంపీ నామ



## వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ తో కలసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

వైరా నియోజకవర్గం, జూలూరుపాడు మండలంలో బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం విస్తృతంగా పర్యటించారు అందులో భాగంగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ తో కలిసి మండలంలోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు ముందుగా గుండెపుడి గ్రామం నందు వైస్ ఎంపీపీ గాదె నిర్మల కుటుంబాన్ని, మరియు కాళ్లూరి వెంకటేశ్వర్లు కుమారుడు యతిరాజు కుటుంబాన్ని, మరియు గాదే సీతారామయ్య కుమారుడు గాదే సురేష్ కుటుంబాన్ని మరియు వెంగన్నపాలెం గ్రామం నందు భోగిని చిన్నకేశవులు కుటుంబాన్ని వారి ఇళ్లకు వెళ్లి ఇటీవల మృతి చెందిన వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ లావుడ్యా సోనీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్, జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, కొమ్మిని పాండురంగారావు, పోల్ దాస్ కృష్ణ మూర్తి , రైతు బందు మండల అధ్యక్షులు యదలపల్లి వీరభద్రం, వైస్ ఎంపీపీ గాదే నిర్మల, స్థానిక సర్పంచ్ బానోత్ నరసింహారావు, వెంగన్నపాలెం సర్పంచ్ గలిగే సావిత్రి, సాయిరాం తండా సర్పంచ్ బాదావత్ రోజా, మండల ప్రధాన కార్యదర్శి నున్న రంగారావు, చౌడం నరసింహారావు, మండల ఉపాధ్యక్షుడు ఎస్కే మైబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పనితి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు ధర్మ, మోదుగు రామకృష్ణ, యల్లంకి పుల్లయ్య, గాదె కృష్ణయ్య, రామిశెట్టి నాగేశ్వరావు, బొజ్జ తండ సర్పంచ్ లావుడియా కిషన్ లాల్ , చింతల తండా సర్పంచ్ భూక్య రాములు, రోకటి సురేష్, వేల్పుల నరసింహారావు, ఉపసర్పంచ్ దేవరకొండ కిరణ్,మాడుగుల నాగరాజు,ప్రభాకర్, గుమ్మడి వెంకటేశ్వర్లు, పవన్, బాదావత్ బాలాజీ, బాదావత్ లక్ష్మణ్, పోతురాజు నరసింహారావు, నరేందర్, చెంగల నరసింహారావు, సీరంశెట్టి రామారావు, గౌరవ సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

**లగడపాటి చంద్రప్రకాష్ రావు గారి**

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ నామ నాగేశ్వరరావు

ఆదివారం నాడు బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత ఖమ్మం, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కొత్తగూడెంలో పర్యటించారు అందులో భాగంగా స్థానిక శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు గారితో కలసి కొత్తగూడెం లోని శ్రీనగర్ కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ తండ్రి లగడపాటి చంద్ర ప్రకాష్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఏర్పాటుచేసిన చంద్రప్రకాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహాలక్ష్మి, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు కొట్టే వెంకటేశ్వర్లు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, భారపాటి వాసుదేవరావు, బిక్కసాని నాగేశ్వరావు గారు, కిలారి నాగేశ్వరరావు, సయ్యద్ రసూల్ , %ూజ% మెంబెర్ గుగులోత్ కృష్ణ చుక్క సురేష్ గౌడ్, మంద హనుమంతు, మల్లెల రవిచంద్ర, పరుచూరి కృష్ణమోహన్, జంపన్న చౌదరి, తిరుపతిరావు, మేడ మోహనరావు సహా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు







# కల్లూరు మండలంలో పర్యటించిన బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత , ఎంపీ నామ



## ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ నామ పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలంలో ఆదివారం నాడు బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గారు విస్తృతంగా పర్యటించారు అందులో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారితో కలసి మండలం లోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు ముందుగా మండల కేంద్రంలో ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయా విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం తో పాటుగా అక్కడే ఉన్న యోగ కేంద్రం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు అలానే చారుగుండ్ల వారి ఫంక్షన్ హాల్ గుర్రం శ్రీనివాసరావు మనవరాలు బారశాల



కు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు అనంతరం మండలంలోని కప్పలబంధం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి మృతి చెందిన గుర్రాల లక్ష్మారెడ్డి, లక్కిరెడ్డి రామిరెడ్డి గార్ల ఇళ్లకు వెళ్ళి వారి కుటుంబాలను అలానే గూడూరు రంగారెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడ నుండి చంద్రుపట్ల గ్రామానికి చేరుకొని గ్రామంలో ఇటీవల



మరణించిన పైళ్ళ తిరుమలరావు,కోమటి పుల్లయ్య, నెరేళ్ల లక్ష్మణరావు, కాటంనేని నాగయ్య, పాస్టర్ రాయల శ్రీనివాసరావు, కాటంనేని సత్యనారాయణ, వల్లభనేని శ్రీనివాసరావు, గుంజా వీరభద్రం ల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో %ఐజమీా% చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, మండల రైతు బంధు సమితి కన్వీనర్ లక్కినేని రఘు, మండల రైతు సంఘం అధ్యక్షుడు కర్నాటి జై బాబు రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల పార్టీ కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మాజీ ఎంపీపీ అత్తునూరి రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, సర్పంచులు నందిగామ ప్రసాద్, రావి సూర్యనారాయణ, గంగవరపు శ్రీనివాసరావు, భూక్య మాన్ సింగ్, కర్నాటి సాంబశివారెడ్డి, మందపాటి మాధవరెడ్డి, జక్కంపూడి కిషోర్, శరబు వెంకటే శ్వరరావు, వల్లభనేని బాబురావు, కొమ్మినేని రామారావు, కర్నాటి శ్రీనివాసరెడ్డి, పైళ్ల రాధాకృష్ణ, వల్లభనేని శ్రీనివాసరావు, బొక్క వెంకటేశ్వర్లు, శీలం కిరణ్, సహా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**ఖమ్మం, కెరటం న్యూస్**

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గాంధీ చౌక్ గోల్డ్ %ు% సిల్వర్ రిఫనరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు , చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు లు పాల్గొని మాట్లాడారు . శత్రువుకు ఎదురుగా నిలబడి ఎన్నో విపత్తులను ఎదుర్కొన మహావీరుడు , ధైర్యశాలి మన ఛత్రపతి శివాజీ ఓటమి ఎరగని ధీరుడు అని కొనియాడారు . వీరత్వం ఆయన రక్తంలో ఉందని పేర్కొన్నారు .





మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు . ఈ కార్య క్రమంలో గోల్డ్, సిల్వర్ అసోసి యేషన్ నాయ కులు బందు సూర్యం, నాకారికంటి సతీష్, రాం దాస్, పాపట్రావు, శివాజీ, నారా యణ్, రాజేం దర్, అశోక్, చందు, 36వ డివిజన్ సెక్రెటరీ పిల్లుట్ల కృష్ణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

**ఖమ్మం, కెరటం న్యూస్**



గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న (72) మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు సంతాపం తెలియజేశారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు ఆయనకు ఉందని, ప్రజలతో ఎప్పుడు మమేకమై అనేక సమస్యలను పరిష్కరించి, మృదు స్వభావిగా మంచి పేరు తెచ్చుకున్నాం ని అన్నారు. సాయన్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## నందమూరి తారకరత్న మృతికి సంతాపం

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 19 దుమ్ముగూడెం:**

నందమూరి కుటుంబ నట వారసుడిగా,సినిమాల్లో నటిస్తూ, తెలుగు దేశం పార్టీకి,తన అవసరంమేర సహకారం అందిస్తూ,క్రమేణారాజకీయాల్లోకి కీలకపాత్రగా తారక రత్న వస్తాడనుకుంటే,ఇలా శివైక్యం చెందుతారని అనుకోలేదని తెలంగాణ రాష్ట్ర నాటక రంగ సంస్థల సమాఖ్య జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీ కొమరందామోదరరావు అన్నారు ఆయన మృతికి ఆదివారం తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అభిమానులను, దుఃఖ సాగరంలో ఉంచి తనువు చాలించారని, తారక రత్నవారి ఆత్మ పరమాత్మలో లీనం అవుతూ దైవత్వం పొందాలని, కళాకారులు విశ్వసిస్తున్నారని.కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పిం చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూన్నట్లుతెలిపారు తారకరత్న మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో పిలక నాగేంద్రరెడ్డి,ముక్కెర రాంబాబు, శ్రీనివాస్, ఆకుల కృష్ణార్జున రావు, ఆకుల రామారావు, యగ్గడి ప్రభాకర్, సంతపురి నరసింహారావు, గోసంగి కిరణ్ ,అప్పన సుధాకర్, కర్రి భాస్కర్, కోంద్రు రాజు తదితరులు ఉన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలి



## పాలేరు వ్యాప్తంగా విస్తృత ప్రచారం సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండగట్టాలని సిపిఐ (ఎం) పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం రచ్చ నరసిం హారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులం పేరుతో, మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ఓట్ల రాజకీయం చేస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ ఆస్తులను దోచిపెడుతుందని అన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలలో అరాచకాలను సృష్టి స్తూ అడ్డదారుల్లో చట్ట విరుద్ధంగా ఎమ్మెల్యేలను సంతల్లో సరుకులు మాదిరిగా కొనుగోలు చేసి ప్రభుత్వాలు ఏర్పాటు చేసి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అరకొరగా వచ్చే ఓట్లు సీట్ల ద్వారా అడ్డదారుల్లో రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కుట్ర చేస్తుందన్నారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్ట నీయమని, తెలంగాణలో బిజెపి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా రానున్న మార్చి నుండి పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో ప్రచార జాతాను నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి అను సరిస్తున్న అరాచకాలు మతోన్మాద విధానా లపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య వంతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రచారానికి ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, లౌకిక శక్తులు, అన్ని వర్గాల ప్రజానీకం భాగ స్వా ములు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నాయ కులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వ రరావు, కట్టెకోల వెంకన్న, రాసాల కనక య్య, గంజికుంట్ల వెంకటయ్య, సిరికొండ ఉమా మహే శ్వరి, బెల్లం లక్ష్మి, బండి రామ్మూర్తి, మం దడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, పెద్ది రాజు నరసయ్య, ఎరదేశి నరసింహారావు, శీలం అప్పా రావు, ఎడ్ల తిరుపతిరావు, శివరాజు పాల్గొన్నారు.



## వద్దిపేట గ్రామంలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి

**చర్ల, కెరటం న్యూస్**

ప్రజాగోష బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ లలో భాగంగా ఆదివారం చర్ల మండలంలో ఉంజు పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ ఇర్పా అంజిబాబు అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,మాజీ శాసన సభ్యురాలు కుంజా సత్యవతి పాల్గొని మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు,గ్రామ సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వద్ది పేట గ్రామంలో గ్రామ ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కనీసం తాగడానికి నీటిని ఇవ్వలేని నిద్రమత్తులో ఉందని గత ఆరు నెలల ముందు వద్దిపేట గ్రామ పర్యటన నిమిత్తం వచ్చిన జిల్లా కలెక్టర్ ఓద్దిపేట గ్రామంలో బోరు వేయిస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు బోరు వేయకపోవడంతో గ్రామ ప్రజలు త్రాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వాధికారులు, కలెక్టర్ స్పందించి వద్దిపేట గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చాలని ఈ సందర్భంగా కోరారు ..అంతకంటే ముందు ఉంజు పల్లి గ్రామం లో జరిగిన ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న ఈ ముఖ్యమంత్రిని గద్దె దింపి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో భద్రాచలం నియోజకవర్గంలో గెలిపించాలని,భద్రాద్రి రాముని గడ్డ మీద కాషాయ జెండా ఎగరవేయాలని ప్రజలను, కార్యకర్తలను కోరారు. సొమ్ము కేంద్రానిది సోకు కేసిఆర్ ది అని అన్నారు. గ్రామాల్లో ఒకప్పుడు ఎరువుల బస్తాల కోసం రైతులు లైన్లో చెప్పులు, పాస్బుక్కులు పెట్టి ఎదురుచూసేవారని, రైతులకు ఎరువుల బాధలు తీర్చేందుకు ఎప్పుడో మూతపడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని 6300 కోట్లతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పున ప్రారంభించారని అన్నారు. తెలంగాణలో ప్రజలు విద్యుత్ అవసరాలను తీర్చేందుకు రామగుండం ఎన్టీపీసీ ద్వారా 8500 కోట్లతో 4000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారని నరేంద్ర మోడీ ప్రజా వైద్యం కోసం బీబీనగర్లో ఎయిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించారని, పల్లె నుంచి పట్టణానికి అక్కడి నుంచి రాష్ట్రాలకు అనుసంధానం చేసే లింకు రోడ్లను మంజూరు చేసిన ఘనత బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు భారతీయ జనతా పార్టీ కి మద్దతుగా నిలిచి మోసపూరిత ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపూరి సురేష్, మండల అధ్యక్షులు నక్కా కన్నా రావు,బూత్ అధ్యక్షులు బోడిక గంగరాజు సోమరాజు, పోనేం రాజేష్ కుమార్, కార్యదర్శి ఆలెం సమ్మయ,సున్నం గంగరాజు, ఎడవల్లి శేషగిరి,చిడెం గోపి, సీనియర్ నాయకులు సాధం లొకనాధం, ముత్తారం రత్తయ్య మేడి పాల్ కోసం రమేష్, సోమరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో వైభవంగా మరిడమ్మ జాతర

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 19 దుమ్ముగూడెం :**

దుమ్ముగూడెం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో మరిడమ్మ జాతర వైభవంగా కోలాహలంగా జరిగింది శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ముగిసిన ఐదవ రోజు మరిడమ్మ జాతర జరపడం ఆనవాయితీగా వస్తుంది ఇందులో భాగంగానే జాతర ముగిసిన ఐదవ రోజైన ఆదివారం నాడు మరిడమ్మ జాతర ని గ్రామస్తులు జరుపుకున్నారు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైన జాతరలో మరిడమ్మ ప్రభను మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో కుర్ర కారు ముత్యాలతో కోలాహలంగా దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధి నుండి ఊరేగింపుగా ములకపాడు గ్రామంలో గల అమ్మవారి చెట్టు వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ ఊరేగింపు కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

